క్లుప్తంగా

వాహనాల తనిఖీ



తాడూరు: మండలంలోని మేడిపూరు వద్ద శనివారం వాహనాల తనిఖీ చేశారు. ప్రతి రోజు 50కిపైగా వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు అధికారి శ్రీనివాసులు తెలిపారు. నేటి వరకు ఎలాంటి డబ్బులు లభించలేదన్నారు.

అధ్యాపకుడికి డాక్టరేటు



కల్వకుర్తిరూరల్: పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకుడిగా పనిచేస్తున్న వెంకటేష్‌గౌడ్‌కు డాక్టరేటు పట్టా లభించింది. ఈయన ఆధునిక సాహిత్యం, వృత్తిజీవన చిత్రన అంశంపై ఆచార్య కమలాకరశర్మ పర్యవేక్షణలో పరిశోధన చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ నుంచి ఈ అంశానికి పీహెచ్‌డీ అందుకున్నట్లు ఆయన శనివారం తెలిపారు.

నిబంధనలు పాటించాలి



కల్వకుర్తి: ఎన్నికల విధుల్లో పనిచేసే ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని రిటర్నింగ్ అధికారి శ్రీనునాయక్ సూచించారు. శనివారం పట్టణంలోని డిగ్రీ కళాశాలలో పోలింగ్ ఆఫీసర్లకు అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లకు ఎన్నికల వ్యవహారంపై శిక్షణ ఇచ్చారు. ఇందులో భాగంగా ఎల్రక్టానిక్ ఓటింగ్ మిషన్ల పనితీరుపై మరోసారి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్నికల విధుల్లో వెళ్తున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు.

మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు

ఉప్పునుంతల: మండలంలోని జప్తీ సదగోడుకు చెందిన మొగిలి మహేష్ శనివారం ఉదయం మద్యం బాటిళ్లను తరలిస్తూ మండల కేంద్రంలో పట్టుబడినట్లు ఏఎస్‌ఐ అంజయ్య తెలిపారు. అతని వద్ద నుంచి రెండు కాటన్లు మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసినట్లు ఏఎస్‌ఐ తెలిపారు.

మద్యం పట్టివేత

అమ్రాబాద్: పదర మండలం ఇప్పలపల్లి, గానుగుపెంటలో శనివారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. 27లీటర్ల మద్యం, 26 లీటర్ల బీర్లు, 30 కిలోల నల్లబెల్లం, ఐదు లీటర్ల సారా, 20కిలోల పటిక స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ కృష్ణ పేర్కొన్నారు.

గ్యారంటీలను నమ్మేస్థితిలో ఎవరూ లేరు



అచ్చంపేట రూరల్: కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తానంటున్న ఆరు గ్యారంటీలు ప్రజలు నమ్మేస్థితిలో లేరని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శనివారం మండలంలోని రంగాపూర్, దర్గాతండా, బొల్గట్‌పల్లి, లక్ష్మాపూర్, గుంపనపల్లిలో ప్రచారం నిర్వహించారు. అధికారం కోసం కాంగ్రెస్ పాకులాడుతుందని, ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీని గ్రామాల్లో బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ శాంతాబాయి, సర్పంచ్ లోక్యానాయక్, మనోహర్, తులసీరాం, పర్వతాలు, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీధర్, రవి, వెంకటయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

దొర చేతిలో తెలంగాణ బందీ

బిజినేపల్లి: పోరాడి సాధించుకున్న తెలంగాణ దొరల చేతిలో బందీ అయ్యిందని బీఎస్పీ నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్తపల్లి కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు. ఉద్యమంలో సీఎం కేసీఆర్ ప్రకటించిన నీళ్లు, నిధులు, నియామకాలను మరిచి బహుజనులను ఆర్థికంగా, సామాజికంగా ఎదగనీయకుండా గొర్లు, బర్లు, పంపిణీ చేసి విద్యకు దూరం చేశారన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

కోడేరు: మండల కేంద్రం, రాజాపూర్ బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. మండల కోఆప్షన్ మెంబర్ అబ్దుల్ ఖరీం, జగదీశ్వర్‌రావు పార్టీ కండువాలను కప్పారు. వారు మాట్లాడుతూ జూపల్లి కృష్ణారావు గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాజు, రామకృష్ణ, బాబు, ప్రవీణ్, నిరంజన్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చా



మార్కండేయ రిజర్వాయర్‌లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

● ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి



మార్కండేయుడికి అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే మర్రి



అభిషేకం కోసం నీటిని తీసుకొస్తున్న ఎమ్మెల్యే

బిజినేపల్లి: 'మండలంలోని 5 గ్రామాలు, 17 గిరిజన తండాల పరిధిలో పొలాలు ఎన్నో ఏళ్లుగా బీడు వారి ఉన్నాయి. ఆ పొలాలను పచ్చని సిరులు పండేలా మారుస్తానని మీకు మాటిచ్చా. ఆ మాట ప్రకారమే ఈ రోజు నీళ్లు మీ ముందు కనిపిస్తున్నాయ'ని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. మార్కండేయ లిఫ్టు పూర్తి కావడంతో శనివారం మార్కండేయ చెరువులోని కృష్ణా జలాలతో గిరిజన రైతులతో కలిసి ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని గంగారం, శాయిన్‌పల్లి, మమ్మాయిపల్లి, లట్టుపల్లి, 17 గిరిజన తండాల కలల ప్రాజెక్టు ఈ మార్కండేయ ప్రాజెక్టు అని, ఈ ప్రాజెక్టుతో దాదాపు 8 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు సీఎం కేసీఆర్ 2018 ఎన్నికల ప్రచారంలో భాగంగా హామీ ఇచ్చారన్నారు. ఈ లిఫ్టు నిర్మాణానికి రూ.86 కోట్ల నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేశారన్నారు. ఈ లిఫ్టు నిర్మాణంతో బిజినేపల్లి మండలం మొత్తం పూర్తిగా సస్యశ్యామలం అవుతుందన్నారు. అడిగిన వెంటనే మార్కండేయ లిఫ్టు మంజూరు చేసినందుకు బిజినేపల్లి రైతాంగం తరపున సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే మర్రి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సంప్రదాయ పద్ధతిలో రిజర్వాయర్‌లో ఎమ్మెల్యే మర్రి స్నానం ఆచరించి కృష్ణా జలాలకు పూజలు చేశారు. అలాగే మార్కండేయస్వామికి జలాభిషేకం, ప్రత్యేక జరిపారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ రఘునందన్‌రెడ్డి, నాయకులు నాగం శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లిలో ప్రచారం..



గౌరారంలో మాట్లాడుతున్న నాగంజనార్దన్‌రెడ్డి

తెలకపల్లి: మర్రిజనార్దన్‌రెడ్డిని మూడోసారి గెలిపించాలని మాజీ మంత్రి నాగంజనార్దన్‌రెడ్డి శనివారం గౌరారంతోపాటు పలు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను మర్రి సమర్థవంతంగా అమలు చేశారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని, రైతుబంధు, రైతుబీమా, రైతులకు 24 గంటల కరెంట్, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, మిషన్‌భగీరథ, మిషన్ కాకతీయ, సాగు, తాగునీరు అమలు చేశారన్నారు. మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపితే మరింత అభివృద్ధి చేస్తారని ఆశీర్వదించాలని కోరారు.

కాంగ్రెస్‌తోనే మైనార్టీలకు సంక్షేమం



అచ్చంపేటలో ఐక్య సంకేతం చూయిస్తున్న నాయకులు

అచ్చంపేట రూరల్/లింగాల: రాష్ట్ర సాధనకు ముస్లిం, మైనార్టీలు ముఖ్యపాత్ర పోషించారని బీహార్ సీఎల్పీ నాయకుడు షకీల్ అహ్మద్, రాజ్యసభ సభ్యుడు సయ్యద్ నసిర్ హుస్సేన్, సీడబ్ల్యూసీ మెంబర్ అజ్మత్ హుస్సేన్ అన్నారు. శనివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో ముస్లిం, మైనార్టీల ఆత్మీయ సమ్మేళనాన్ని డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. రాష్ట్రం సాధించి పదేళ్లు దాటినా ఇప్పటి వరకు ప్రభుత్వం ముస్లింలకు ఏ మాత్రం లాభం చేకూర్చలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ముస్లింలకు 4శాతం రిజర్వేషన్ కల్పించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని, వెంటనే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని అచ్చంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీకృష్ణ అన్నారు. శనివారం లింగాల మండలంలోని మగ్దూంపూర్, కొత్తకుంటపల్లి, జీల్గుపల్లి, జీల్గుపల్లి తండా, దత్తారం కోమటికుంట, శాయిన్‌పేట, అప్పాయపల్లిలో ప్రచారం నిర్వహించారు.

ప్రచారాల జోరు

తాడూరు: ఎన్నికల సమయం కొద్ది రోజులే ఉండడం వల్ల మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ బరిలో ఉన్న స్వతంత్ర అభ్యర్థులు ప్రచారాలు ముమ్మరం చేశారు. ఇంటింటి వద్ద ఓటర్లను కలిసి ఓటు వేసే విధానంపై అవగాహన కల్పిస్తూ ఆయా పార్టీలు ఇచ్చిన మేనిఫెస్టోను ఓటర్లకు వివరిస్తున్నారు.

రైతులను ఆదుకున్నది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే



ఊర్కొండ: జడ్చర్ల నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి శనివారం మండలంలోని రాచాలపల్లి, ఊరుకొండపేట, జకినాలపల్లి, నర్సంపల్లి, ఇప్పపాడు, జగబోయినపల్లి రాంరెడ్డిపల్లి, గుడిగానపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ వస్తే మళ్లీ చీకటి రోజులే వస్తాయన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నా ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. రైతులను ఆదుకున్నది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే అని తెలిపారు.

వట్టెం రిజర్వాయర్‌ను సందర్శించిన విద్యార్థులు



రిజర్వాయర్ వద్ద విద్యార్థులు

బిజినేపల్లి: మండలంలోని కారుకొండ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు శనివారం ఉదయం వట్టెం రిజర్వాయర్‌ను సందర్శించారు. శనివారం నో బ్యాగ్ డే కావడంతో రిజర్వాయర్ సైట్‌ను, నీరు వచ్చే, నిల్వ చేసే ప్రదేశాలను సందర్శించారు. హెచ్‌ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజకీయ ప్రక్షాళనకు ఉద్యమం

వీపనగండ్ల/చిన్నంబావి: యువతరం ప్రతినిధిగా శాసనసభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన శిరీష గెలుపు రాజకీయ ప్రక్షాళన ఉద్యమానికి నాంది కావాలని సీబీఐ మాజీ డైరెక్టర్ జెడీ లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం వీపనగండ్ల మండలంలోని బొల్లారం, చిన్నంబావి మండల కేంద్రంలో కొల్లాపూర్ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన శిరీష అలియాస్ బర్రెలక్క తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బు, మద్యంతో రాజకీయ విలువలు పూర్తిగా నాశనం అవుతున్న తరుణంలో ఎంతో ధైర్యంతో నామినేషన్ వేసి యువతరానికి శిరీష ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎన్నికల ప్రచారంతో పాటు పోలింగ్ బూతులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గూర్చి ఆమెకు తగు సూచనలు, సలహాలు ఇచ్చినట్లు తెలిపారు.

పాన్‌గల్: మండలంలోని బుసిరెడ్డిపల్లిలో శనివారం రాత్రి స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్క అలియాస్ శిరీష ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వాలు యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.

అభివృద్ధి కావాలంటే బీఆర్‌ఎస్ గెలవాలే



చిక్కేపల్లిలో ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న కార్యకర్తలు

కొల్లాపూర్: అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిర్విఘ్నంగా కొనసాగాలంటే బీఆర్‌ఎస్ మళ్లీ గెలవాలే అని ఆ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసి నేనావత్ శివుడు శనివారం కొల్లాపూర్‌లో ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అనంతరం హర్షవర్ధన్‌రెడ్డి సింగోటం లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. గతంలో 19 ఏళ్ల కొల్లాపూర్‌ను పాలించిన జూపల్లి ఆయన స్వార్థ ప్రయోజనాలు తప్ప ప్రజల గురించి పట్టించుకోలేదన్నారు. ఆయన హయాంలో ఒక వర్గానికి తప్ప ప్రజలకు ఎటువంటి లబ్ధి చేకూరలేదని ఎద్దేవా చేశారు. రాజకీయాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించామన్నారు.

కొల్లాపూర్‌లో జోరుగా ప్రచారం

కొల్లాపూర్ పట్టణంలోని అన్ని వార్డుల్లో బీఆర్‌ఎస్ నాయకులు, కౌన్సిలర్లు ఇంటింటి ప్రచారం జోరుగా నిర్వహించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్, తాగునీరు, సాగునీటి కష్టాలు ఏర్పడతాయన్నారు.

కోడేరు: మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, సర్పంచ్ వెంకటస్వామి, రాష్ట్ర నాయకుడు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంతో పాటు నక్కలపల్లి, వెనచర్ల, ఆదిరాల, పెద్దకార్పాముల, కల్వకోల్, సాతాపూర్ గ్రామాల్లో బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డిని అధికా మెజారిటితో గెలిపించాలని కోరారు. నక్కలపల్లిలో సర్పంచ్ రాధిక, వార్డు సభ్యులు సుధాకర్‌రెడ్డి, సుగుణాకర్‌రెడ్డి, రాములు, రవీందర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు.

పాన్‌గల్: సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి గ్రామంలో అభివృద్ధి జరిగిందని మరోసారి బీఆర్‌ఎస్‌ను ఆదరిస్తే మరింత అభివృద్ధి కొనసాగుతుందని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కదిరెపాడు, శాగాపూర్, శాగాపూర్‌తండా, చిక్కేపల్లి, జమ్మాపూర్, బండపల్లి, కొత్తపేట, పాన్‌గల్ గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మి, వెంకటయ్యానాయుడు, బాలయ్య, సోమ్‌నాథ్‌నాయక్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి కృతజ్ఞతలు చెబుతున్న వృద్ధురాలు

చిన్నంబావి: ఈ ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి విజయం సాధించి సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొడతారని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని బెక్కెం గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 300 మంది కార్యకర్తలు ధారాసింగ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో గోవింద్ శ్రీధర్‌రెడ్డి, రాజురెడ్డి, విష్ణు, రామకృష్ణ, బాలు తదితరులు పాల్గొన్నారు.

ఒక్కసారి అవకాశం ఇవ్వండి



ఖానాపూర్‌లో రోడ్‌షో నిర్వహిస్తున్న కుచుకుళ్ల రాజేష్‌రెడ్డి

బిజినేపల్లి/తెలకపల్లి: నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుచుకుళ్ల రాజేష్‌రెడ్డి శనివారం ఖానాపూర్‌లో ప్రచారం నిర్వహించారు. గ్రామానికి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు పూల వర్షంతో ఘనస్వాగతం పలికారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి కందనూలు ప్రజలకు చేసిన అన్యాయంపై విరుచుపడ్డారు. అవినీతి మచ్చలేని వారసుడిగా తాను వచ్చానని, ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు.

ఇంటింటి ప్రచారం..

తెలకపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. పింఛన్లు, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఆడపిల్లల పెళ్లి చేస్తే రూ.లక్షతో పాటు తులం బంగారం ఇవ్వనుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందని, మంచిపాలన అందాలంటే కాంగ్రెస్ వలన సాధ్యం అవుతుందన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి రాజేష్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపి ఆశీర్వదించాలని కోరారు.



తెలకపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆరు గ్యారంటీలతో అన్ని వర్గాలకు మేలు

కల్వకుర్తిరూరల్/వెల్దండ: కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తే కచ్చితంగా అమలు చేసి తీరుతుందని యువజన కాంగ్రెస్ నాయకుడు ఆశాదీప్‌రెడ్డి అన్నారు. శనివారం కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డినారాయణరెడ్డి తరపున తాండ్ర, కొట్ర, సుద్దకల్ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. మహిళలకు రూ.2500 మహాలక్ష్మి పథకం ద్వారా అందిస్తుందని, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించడంతో గృహలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి పేదింటి మహిళకు రూ.5 లక్షలు ఇంటి నిర్మాణానికి అందజేస్తుందన్నారు. పార్టీ విజయం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి రాజేష్‌రెడ్డి కోరారు. మండలంలోని తోటపల్లి, వేపూరు, ఎల్లికట్ల తదితర గ్రామాలలో ఆయన ప్రచారం నిర్వహించారు.

సభకు తరలిన కార్యకర్తలు..

రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలో శనివారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదప్రజలకు న్యాయం లభిస్తుందన్నారు.



వెల్దండలో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఈవీఎంలపై కాంగ్రెస్ పార్టీ అవగాహన

మన్ననూర్: సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు తప్పిదం చేయకుండా అనుకున్న అభ్యర్థికే ఓటు వేసేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం ప్రశాంతి నగర్, మన్ననూర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి డీసీసీ ఉపాధ్యక్షుడు కొయ్యల శ్రీనివాసులు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో తిరుగుతూ ఈవీఎం ద్వారా ఓటును వినియోగించుకునే పద్ధతిని ఓటర్లకు తెలియజేశారు. కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి వంశీకృష్ణ కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి



వెల్దండలో ప్రచారం నిర్వహిస్తున్న ఆచారి

వెల్దండ: బీజేపీ ప్రభుత్వ పాలనలోనే దేశం అభివృద్ధి చెందుతుందని కల్వకుర్తి బీజేపీ అభ్యర్థి ఆచారి పేర్కొన్నారు. శనివారం మండలంలోని బైరాపూర్, చెదురుపల్లి, దుబ్బతండా, నగారగడ్డతండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పేద ప్రజల సంక్షేమానికి ప్రధాని నరేంద్రమోదీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రాష్ట్రంలో ప్రజలు బీజేపీ ప్రభుత్వ పాలన కోరుతున్నట్లు పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరవేయాలని ఆయన కార్యకర్తలను, ప్రజలను కోరారు.

ఊపందుకున్న ఇంటింటి ప్రచారాలు

ఉప్పునుంతల: ఎన్నికల సమయం దగ్గర పడుతున్నందున మండలంలోని గ్రామాల్లో నాయకులు, కార్యకర్తల ఇంటింటి ప్రచారాలు ఊపందుకున్నాయి. ఆయా పార్టీల నాయకులు ఉదయాన్నే ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్నారు. ముఖ్యంగా మండలంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యనే ప్రధాన పోటీ ప్రచారం సాగుతుంది. బీఆర్‌ఎస్ నాయకులు గడచిన పదేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు మాత్రం బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలుచేసే ఆరు గ్యారంటీ పథకాలను వివరిస్తున్నారు.

రాష్ట్రంలోనే అనేక సంక్షేమ పథకాలు



రాచూర్‌లో మాట్లాడుతున్న జైపాల్‌యాదవ్

వెల్దండ: కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని కల్వకుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని తిమ్మినోనిపల్లి, రాచూర్‌తండా, రాచూర్, కుప్పగండ్ల, బొల్లంపల్లి, చెదురుపల్లి, కొట్ర, పోతేపల్లిలో బీఆర్‌ఎస్ బైక్ ర్యాలీ నిర్వహించి ఎన్నికల ప్రచారం చేశారు. ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా సాగునీరు, ఉచిత విద్యుత్ రావడంతో వ్యవసాయ రంగంలో రైతులు బంగారు పంటలను దిగుబడి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ మారెడుదిన్నె గ్రామంలో ప్రచారం చేపట్టారు.

మతోన్మాద శక్తులను ఓడిద్దాం

పాన్‌గల్: ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీని ఎన్నికల్లో ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ పార్టీ శ్రేణులకు సూచించారు. శనివారం మండలంలోని తెల్లరాళ్లపల్లిలో పార్టీ కొల్లాపూర్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ జబ్బార్ మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలకు పాల్పడుతుందని, కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతూ కుట్రలు చేస్తుందన్నారు. రైతు, కార్మిక, పేదల వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ఆయా వర్గాలను ఇబ్బందులకు గురిచేస్తుందని వాపోయారు. కార్యక్రమంలో నాగిరెడ్డి, బాల్యానాయక్, కృష్ణయ్య, వేణుగోపాల్, మహబూబ్‌పాషా పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99516 02829
మహబూబ్‌నగర్ జిల్లా: 90102 34478, 90105 22215, 97051 35557, 90108 69797, జడ్చర్ల: 97051 35557
నాగర్‌కర్నూల్ జిల్లా: 90100 06785
వనపర్తి జిల్లా: 95539 55603
జోగులాంబ గద్వాల జిల్లా: 95539 55603
నారాయణపేట జిల్లా: 90109 62007
Office mail : advtmbnr@gmail.com